సమావేశంలో మాట్లాడుతున్న జి.ఓబులు

కార్పొరేట్ల కొమ్ముకాస్తున్న కేంద్రం

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

ప్రజాశక్తి -పెనుకొండ

కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసి కార్పొరేట్లకు కొమ్ముకాస్తోందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు విమర్శించారు. శనివారం పట్టణంలోని శ్రీసత్యసాయి డిగ్రీ కళాశాలలో సిఐటియు జిల్లా సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న ఓబులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణ చేస్తూ కార్పొరేట్లు అంబానీ, ఆదానీల ఆస్తులు పెంచే విధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చేస్తోందన్నారు. కార్మికులకు ఎనిమిది గంటల పని దినం నుంచి 12 గంటలు పెంచి మరింత శ్రమ దోపిడీ చేసేందుకు కుట్ర జరుగుతోందన్నారు. అసంఘటిత రంగంలో కార్మికులను నిర్వీరం చేసేలా కేంద్రం చర్యలు ఉండడం దుర్మార్గం అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు కార్మికలోకం సిద్ధం కావాలన్నారు. కార్మిక చట్టాల పరిరక్షణ కోరుతూ నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మూడు లక్షల మంది కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ కార్మికులు ఉంటే 2000 మంది కార్మికులను రెగ్యులర్ చేసి ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులతో ఒపిఎస్ కాకుండా జిపిఎస్‌ను బలవంతంగా ఒప్పించేందుకు చూస్తోందన్నారు. అదేవిధంగా వాటర్ వర్క్స్ స్కీమ్‌కు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా జీతాలు లేని పరిస్థితి ఉందని, కార్మికులకు బకాయిలు జీతాలు అడిగినందుకు నిరసన చేపట్టినందుకు కార్మికులను సిఐటియు నాయకులను మీద కేసులు బనయించడం దుర్మార్గం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు, కార్మికులు బుద్ధి చెప్పడానికి ఎన్నికల్లో సిద్ధమవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటేష్, రమేష్, సాంబ, నరసింహులు, శ్రీదేవి, లక్ష్మీనారాయణ, బాబా తదితరులు పాల్గొన్నారు.

తమ్ముళ్ళ నిర్బంధం

- చంద్రబాబు అరెస్టుతో జిల్లాలో హైటెన్షన్
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నేతల అరెస్టులు, గృహ నిర్బంధాలు
- అరెస్టుపై మండిపడ్డ టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుతో ఉమ్మడి జిల్లాలో హై అలర్టు కొనసాగింది. శనివారం తెల్లవారుజాము నుంచే పోలీసులు అప్రమత్తయ్యారు. నిరసనలు, ఆందోళనలు చేపట్టే అవకాశముందని భావించిన నేతలందరినీ ముందస్తు అరెస్టులు చేశారు. గృహ నిర్బంధాలు చేశారు. చాలా మందిని పోలీసు స్టేషన్లకూ తీసుకెళ్లారు. ఆందోళనలు చోటు చేసుకునే అవకాశముందని భావించి ప్రభుత్వం ఉదయం నుంచే ఆర్టీసీ బస్సులను నిలిపివేసింది. ఉన్నఫలంగా డిపోల్లోకి బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారు. ఎటువంటి బంద్ ప్రకటన లేకుండా ఈ రకంగా బస్సులు ఆపడంతో దూర ప్రయాణాల కోసం సిద్ధమై వచ్చిన వారికి ఏమి చేయాలో పాలుపోని పరిస్థితి నెలకొంది. ఆ తరువాత పరిస్థితి అదుపులోనే ఉందని భావించాక బస్సు సర్వీసులు నడిచాయి.

నిరసనలు -అరెస్టులు

తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. అన్ని మండల కేంద్రాల్లోనూ నిరసనలు చేపట్టగా అక్కడా అరెస్టులు జరిగాయి. అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరిని పోలీసులు అరెస్టు చేసి త్రీటౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్‌ను అనంతపురం నగరంలో అరెస్టు చేసి త్రీటౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిని అరెస్టు చేయడానికి అనంతపురం నగరంలోని ఆయన నివాసానికెళ్లగా ఆయన తప్పించుకుని పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువుకు చేరుకున్నారు. అక్కడ రోడ్డుపై పడుకుని నిరసన చేపట్టారు. మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిని హౌస్ అరెస్టు చేశారు. గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేందర్‌గౌడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

హిందూపురంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

గుండెపోటుతో టిడిపి నాయకుడు మృతి

గుత్తి : చంద్రబాబు అరెస్టు వార్తను టీవీలో చూస్తూ గుత్తికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు, వార్డు సభ్యుడు గుండెపోటుతో మరణించాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... గుత్తి మండలం ధర్మాపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు, వడ్డే అంజినయ్య(55) ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో గ్రామంలోని 4వ వార్డుకు టిడిపి మద్దతుతో వైసిపి అభ్యర్థిపై వార్డు సభ్యునిగా విజయం సాధించారు. శనివారం ఉదయం పొలం పనులకు వెళ్లిన ఆయన ఇంటికి వచ్చాడు. తమ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు వార్తను టీవీలో చూస్తూ ఒక్కసారిగా గుండెపోటుకు గురై కుప్పకూలి మతి చెందాడు. ఆయన మతి పట్ల టిడిపి నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

చంద్రబాబు అరెస్టు వార్త విని గుత్తిలో గుండెపోటుతో మృతి చెందిన టిడిపి నాయకుడు అంజినయ్య

చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం : సిపిఎం

సోమందేపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన తీరు అప్రజాస్వామికం అని సిపిఎం శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ తెలిపారు. సోమందేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు జిల్లాల పర్యటనలో భాగంగా నంద్యాలలో ఉన్నప్పుడు అరెస్టు చేసిన తీరు తీవ్ర అభ్యంతరకరం అన్నారు. ఈ అరెస్టును సిపిఎం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. చంద్రబాబును తక్షణమే విడిచిపెట్టి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో జరిగిన అవినీతి ఆరోపణలపై నిష్పక్షపాతంగా, చట్టబద్ధంగా విచారణ చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని తెలిపారు. చంద్రబాబు అరెస్టు నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన తెలియజేస్తున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులను ఎక్కడికక్కడ గహనిర్బంధం చేయడం ,అరెస్టు చేయడం అదేవిధంగా ఆయన కుమారుడు లోకేష్‌ను అనుమతించకపోవడం అ ప్రజాస్వామికం అన్నారు. దీనిని సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

జగన్ కక్షదారుడు..! : బాలకృష్ణ

హిందూపురం : ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి ప్రతిపక్షనేతలపై కక్ష్యసాధింపులకు పాల్పడుతూ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిలా కాకుండా కక్షదారిడిగా పాలన సాగిస్తున్నారని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు అరెస్టుపై స్పందించి శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. జగన్మోహన్‌రెడ్డి 16 నెలలు జైల్లో ఉన్నందున, చంద్రబాబు నాయుడుని కనీసం 16 నిమిషాలైన జైల్లో పెట్టాలన్న కక్షతో అక్రమ కేసులు బనాయిస్తున్నారని చెప్పారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు నాయుడిని ఏ చట్టం ప్రకారం అరెస్ట్ చేశారని ప్రశ్నించారు. స్కిల్ డెవలప్ మెంట్ పెద్ద కుంభకోణమనేది ప్రచారం తప్పా, ఇందులో ఎలాంటి వాస్తవం లేదన్నారు. 2021లో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన కేసులో ఇంతవరకు ఎందుకు ఛార్జ్‌షీట్ వేయలేదని ప్రశ్నించారు. జగన్ సీఎం అయ్యాక అన్నం తినటం మానేసి, కోర్టుల చేత చివాట్లు తింటున్నారన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, దీనిపై న్యాయపోరాటం చేసి ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని స్పష్టం చేశారు.

బాబు స్కిల్డ్ దొంగ : వైసిపి

చంద్రబాబు ఒక స్కిల్డ్ దొంగ అని వైసిపి ప్రజాప్రతినిధులు ఎద్దేవా చేశారు. శనివారం ఉదయం స్థానిక వైసిపి కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, ఎంపీ గోరంట్ల మాధవ్, జిల్లా పరిషత్ ఛైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్‌మెంట్‌లో పక్కాగా తప్పు చేసారని ఆరోపించారు. రూ.118 కోట్ల నిధులను దారి మళ్లించారని తెలిపారు. సిఐడి ఆధారాలతో బయటపెట్టినందుకే అరెస్టులు జరుగుతున్నాయన్నారు. లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామంటూ చెప్పి ఆ డబ్బులను కాజేసిన దోపిడీ దొంగ చంద్రబాబు అని ఆరోపించారు. ఈ ఒక్క విషయంలోనే కాకుండా అన్నింటిలోనూ అదే రకంగా వ్యవహరించారన్నారు.

రాజీ కేసులకు లోక్ అదాలత్‌లో పరిష్కారం

జూనియర్ సివిల్ జడ్జి రాకేష్

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

రాజీ కాదగ్గ కేసులను లోక్ అదాలత్ చక్కటి పరిష్కారం చూపుతుందని పుట్టపర్తి జూనియర్ జడ్జి రాకేష్ పిలుపు నిచ్చారు. శనివారం జూనియర్ సివిల్ జడ్జి అధ్యక్షతన పుట్టపర్తిలో జాతీయ లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా ఐపిసి క్రిమినల్ సిసిలు చెక్ బౌన్స్ ఎన్ఐ యాక్ట్ 4 కేసులు, ఎమ్‌సి కేసులు 2, సివిల్ కేసులు 6, మనీ మాటర్స్ 4, ఈపి కేసులు 1చ ట్రైటిల్ కేసులు 2, పిఎల్‌సి యెస్ కేసులు బాంక్ రుణాల కేసులు 13 కలుపుకుని 209 కేసులకు లోక్ అదాలత్‌లో పరిష్కారం అయ్యాయి. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ మాట్లాడుతూ రాజీ కాదగ్గ కేసులకు చక్కటి పరిష్కార వేదికగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. కేవలం చిన్న పాటి తగాదాలు మనస్పర్థలు మూలంగా పట్టింపులకు పోయి కేసులు నమోదుచేసుకుని ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి నష్టపోకుండా కక్షిదారుల మధ్య రాజీ కుదర్చడం ద్వారా కేసులకు పరిష్కారం చూపుతున్నామన్నారు. తద్వార కక్షి దారుల మధ్య సత్సంబంధాలు ఏర్పడి గ్రామాలలో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి దోహదం కలుగుతుందన్నారు. పెండింగ్ కేసుల సంఖ్య గణనీయంగా పెరగడంతో కోర్టులకు పనిభారం అధికమవుతోందన్నారు. ఈ క్రమంలో లోక్ అదాలత్ ద్వారా రాజీకాదగ్గ కేసులకు పరిష్కారం చూపి అవార్డు కాపీ అందజేస్తున్నామన్నారు. ఇరు వర్గాలను లోక్‌అదాలత్‌లో విచారించి దోషాలను వారికి వివరించి భవిష్యత్తులో పునరావత్తం కారాదని హెచ్చరికలు సైతం జారీ చేస్తుండడంతో వారిలో నేర స్వభావాన్ని తగ్గించేందుకు కూడా లోక్ అదాలత్‌లు దోహదపడుతున్నాయని వివరించారు. లోక్‌అదాలత్‌లో సత్వర న్యాయం జరుగుతుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్జి రాకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అథావుర్ రహమాన్, శ్రీనివాసులు, లెక్కల యదుభూషన్, నాగేంద్ర, పూజారి ప్రసాద్, ఇందిర, నాగార్జున, బిందు, మహేశ్వరి, అర్బన్ సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, క్రిమినల్ క్లర్క్ మారుతి, కోర్టుకానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో పాల్గొన్న జడ్జి రాకేష్, న్యాయవాదులు

సత్వర న్యాయంతో కక్షిదారులకు ప్రయోజనం

అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

ప్రజాశక్తి-హిందూపురం

న్యాయస్థానాల్లో కక్షదారులు సత్వర న్యాయం పొందడం ద్వారా ఆర్థికంగా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్‌ను ఆమెతో పాటు న్యాయమూర్తులు శ్రీధర్, రాజ్యలక్ష్మిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీజే మాట్లాడుతూ కక్షిదారులు ఇబ్బందులకు కాకూడదన్న ఉద్దేశంతో లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకుంటే ఎలాంటి కక్షలకు అవకాశం ఉండదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకుని సమాజ హితం కోసం పాటుపడాలన్నారు. సమాజంలోని వారందరూ హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా మూడు బెంచ్‌లను ఏర్పాటు చేసి 252 కేసులను పరిష్కరించారు. ఇందులో 36 ఐపీసీ కేసులు కాగా 33 ఎక్సైజ్ కేసులు, 33 పిఎల్‌సి కేసులు తదితర ఇసుక అక్రమ రవాణా, చెక్ బౌన్స్, మెయింటెనెన్స్, ప్రమాద బీమా తదితర కేసులు ఉన్నాయి. ఇందులో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భోజన సౌకర్యాన్ని ఏడీజే తదితరులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఏపీపీలు నగేష్, సుహాసిని, ఏజీపీ శ్రీనివాస్ రెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు సిద్ధూ, కళావతి, పార్వతి, రత్నమ్మలతో పాటు న్యాయవాదులు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, లోక్ అదాలత్ శారద, హేమావతి తదితరులు పాల్గొన్నారు.

కక్షిదారులకు పత్రాలను అందజేస్తున్న ఏడిజె శైలజ

అంధత్వ నివారణకు కృషి అభినందనీయం

ప్రజాశక్తి-హిందూపురం

ట్రినిటీ ఆర్గనైజేషన్, బెంగళూరుకు చెందిన శంకర్ నేంత్రాలయం సంయుక్తంగా ఉచిత అంధత్వ నివారణకు కృషిచేయడం అభినందనీయమని సిఅండ్ఐజి మిషన్ చర్చి అధ్యక్షకార్యదర్శులు అనిల్‌కుమార్, పాల్ తెలిపారు. శనివారం పట్టణంలోని అల్ హిలాల్ పాఠశాల ఆవరణంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెలా రెండవ శనివారం ట్రినిటీ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చూపు కోల్పోయిన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయడంతో పాటు వారికి కావాల్సిన మందులు, కంటి అద్దాలు ప్రయాణ సౌకర్యాలను సైతం కల్పించడం అభినందనీయమన్నారు. ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు మరిన్ని ముందుకు వచ్చి సేవలు అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం 650 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 230 మందికి శస్త్ర చికిత్సకోసం బెంగళూరుకు తరలిచారు. గత నెల 175 మందికి శస్త్ర చికిత్సలు నిర్వహించిన వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ ఆర్గనైజేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కుమార్ రాజా, ఉషారాణి, కంటి వైద్య నిపుణులు, డా॥అనూహ్య, అసుపత్రి సిబ్బంది, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

స్కీం పేరుతో స్కాం

ప్రజల సొమ్ము కాజేసినందుకే చంద్రబాబు అరెస్ట్

వైసిపి ఇన్‌ఛార్జి దీపిక వేణురెడ్డి

దీపిక వేణు రెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

స్కీంల పేరుతో స్కాంలు చేసిన ఘనుడు చంద్రబాబు నాయుడు అని, ప్రజల సొమ్ము కాజేసిన కేసులోనే ఆయన్ను సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారని వైసిపి హిందూపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దీపిక వేణురెడ్డి తెలిపారు. స్కిల్ డెవలెప్మెంట్ కుంభకోణంలో చంద్రబాబు నాయుడును ఏపీ సిఐడి అరెస్ట్ చేసిన నేపథ్యంలో శనివారం వైసిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు ఎంతో నిస్సిగ్గుగా ప్రజాధనాన్ని కాజేసి రూ.వందల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారన్నారు. పీకల్లోతు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న చంద్రబాబును స్కిల్ స్కామ్‌లో స్పష్టమైన ఆధారాలతోనే సీఐడీ అరెస్ట్ చేసిందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు చట్టాలంటే భయం లేకుండా బహిరంగంగా అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ప్రజల సొమ్మును విచ్చలవిడిగా దోపిడీ చేసారన్నారు. ప్రజల సొమ్మును కాజేసిన వారికి ఈ అరెస్ట్ గుణపాఠం అన్నారు. అరెస్టులో రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయంటూ చంద్రబాబు మాట్లాడడం హాస్యాస్పదం అన్నారు. సీమెన్స్ సంస్థ పేరు వాడుకుని చంద్రబాబు అవినీతికి పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలు సిఐడి వద్ద ఉన్నాయన్నారు. చంద్రబాబు అరెస్టుపై టిడిపి నాయకులు నాటకాలు ఆడుతున్నారన్నారు. అవినీతి జరగలేదని చంద్రబాబు నిరూపించుకోవాలి తప్పా, ఇలా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు.

కార్మికుల కష్టార్జితాన్ని చెల్లించాలి

ప్రజాశక్తి-హిందూపురం

తూముకుంట పారిశ్రామికవాడలో గురునానక్ కార్మికుల కష్టార్జితాన్ని యాజమాన్యం వెంటనే చెల్లించాలని ఓపీడీఆర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కార్మికులు చేస్తున్న ఆందోళన శనివారం 6వ రోజుకు చేరింది. వీరికి శ్రీనివాసులు మద్దతు తెలిపి మాట్లాడారు. కార్మికుల హక్కులను యాజమాన్యం కాలరాస్తోందన్నారు. కార్మిక చట్టాలను అమలు చేయకుండా 20 సంవత్సరాలుగా పరిశ్రమ నడుస్తోందన్నారు. ఇప్పటికైనా కార్మిక శాఖ అధికారులు స్పందించి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు రావాల్సిన గ్రాడ్యుటీ తదితర బకాయిలను ఇప్పించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. న్యాయవాది రవికుమార్ కార్మికులకు న్యాయం జరిగేంత వరకు మద్దతుగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు రవికుమార్, ఉపాధ్యక్షుడు పి.బాబు, కార్యదర్శి జి.దేవరాజు, కార్మికులు చాంద్ బాషా, చంద్రశేఖర్, సతీష్, శ్రీనివాసులు, రామచంద్ర, రమేష్ పాల్గొన్నారు.

దీపికను కలిసిన కార్మికులు

తూమకుంట పారిశ్రామిక వాడలోని గురునానక్ పరిశ్రమలో పని చేసే కార్మికులు వారికి న్యాయం చేయాలని కోరుతూ వైసిపి ఇన్‌ఛార్జి దీపిక వేణు రెడ్డిని కలిశారు. శనివారం వైసిపి కార్యలయంలో ఈ విషయంపై ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్మిక శాఖ అధికారులతో చర్చించి న్యాయం చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

ఎపిటిఎఫ్ నూతన కార్యవర్గం ఎంపిక

హిందూపురం : ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం హిందూపురం, లేపాక్షి మండలాల ఏపీటీఎఫ్ కార్యవర్గ సమావేశం హిందూపురం మండల అధ్యక్షులు నారాయణ స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి అంజనమూర్తి, రాష్ట్ర కౌన్సిలర్లు రవిశేఖర్, రాందాస్ నాయక్, మాజీ రాష్ట్ర కౌన్సిలర్ కరణం గురు రాజారావు, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, ఫణి కుమార్, ఇస్మాయిల్, వెంకటరమణ, వెంకట ప్రసాద్, మోహన్, ప్రభాకర్, ఆంజనేయులు, గంగాధర్, అన్నపూర్ణ పాల్గొన్నారు. అనంతరం హిందూపురం మండల శాఖ అధ్యక్షులుగా నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా నారాయణస్వామి, లేపాక్షి మండల శాఖ అధ్యక్షులుగా రామలింగయ్య, ప్రధాన కార్యదర్శిగా ఫణికుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవలే ఉత్తమ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన ఇస్మాయిల్, కొండయ్యలను సన్మానించారు.

పొలిటికల్ హీట్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

జిల్లాలో పొలిటికల్ హీట్ పెరుగుతోంది. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిడిపిలో చోటు చేసుకుంటున్న పరిణామాలు ఉత్కంఠతను రేపుతున్నాయి. ఏమి జరుగుతుందోనన్న గుబులు ఆ పార్టీ శ్రేణుల్లోనూ కనిపిస్తోంది. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు అనంతపురం జిల్లాలో ఈ వారంలో పర్యటించారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుత్తి నియోజకవర్గాల్లో పర్యటించారు. ఇది ముగిసిన అనంతరం కర్నూలు జిల్లాలో పూర్తి చేసుకుని నంద్యాలలోకి ప్రవేశించారు. అక్కడ శనివారం ఉదయం సిఐడి పోలీసులు అరెస్టు చేశారు. ఈ విషయాన్ని అంతకు మునుపే జిల్లా పర్యటనలో ప్రస్తావించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఈ ప్రభుత్వం ఎవరినీ వదలడం లేదు. తననూ అరెస్టు చేస్తుందేమోనని చెప్పడం, ఆ విధంగానే అరెస్టు చేయడం జరిగింది. అరెస్టు చేస్తున్నారని తెలిసాక టిడిపి శ్రేణులు నిరసనకు దిగేందుకు సిద్ధమయ్యారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని . ముఖ్యమైన నాయకులందరినీ ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్లకు తరలించారు. పొలిటికల్‌గా ఇదే ఈ వారం ప్రధాన అంశంగా మారింది. బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ పేరుతో చంద్రబాబు మూడు రోజులు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ వర్గాల ప్రజలతోనూ ముఖాముకి నార్వహించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతూనే.. తాము అధికారంలోకి వస్తే ఏమి చేస్తామన్నది చెప్పారు. మూడు నియోజకవర్గాల్లో పర్యటించడమే కాకుండా టిడిపి శ్రేణులను యాక్టివ్ చేసే ప్రయత్నం చేశారు. కొన్ని నెలల్లో సార్వత్రిక ఎన్నికలు వస్తున్న సమయంలో టిడిపిలో చోటు చేసుకుంటున్న పరిణామాలు ఆ పార్టీ నేతల్లో గుబులు రేపుతోంది. అందరూ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న సమయంలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడ జైలుకెళ్లే పరిస్థితి రావడం ఆ పార్టీ శ్రేణులను గందరగోళ పరిస్థితుల్లోకి నెట్టేస్తోంది. నాయకులు, కార్యకర్తలు అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనలు చేపడుతున్నారు. ఇక ఈ వారంలో ముందుకొచ్చిన అంశం వర్షాలు పడటం. ఆగస్టులో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. 83 శాతం వర్షాభావం నెలకుని పంటలు పూర్తిగా ఎండిపోయే దశకు వచ్చాయి. ఈ సమయంలో సెప్టంబర్‌లో వర్షాలు పడటం కాస్త ఊరటనిచ్చింది. అయితే మండలాల వారీగా చూస్తే ఇప్పటికీ చాలా మండలాల్లో చాలా మండలాల్లో ఇంకా కురవాల్సినంత వర్షం కురవలేదు. పడిన అరకొర వర్షంలోనైనా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకుందామంటే పూర్తి స్థాయిలో విత్తనాలు అందుబాటులో లేవు. రిజిస్ట్రేషన్ ప్రక్రియనే కొనసాగుతోంది. అవి ఇచ్చేలోపు నెలలో తేమ తగ్గిపోయే అవకాశముంది. గత వారంలో వర్షాలొచ్చినప్పటికీ అన్ని మండలాల్లో ఒకే రూపకంగా పడలేదు. ఇప్పటికీ చాలా మండలాల్లో వర్షాభావ పరిస్థితులే నెలకొన్నాయి. ప్రధానంగా సత్యసాయి జిల్లాలో ఎక్కువగానున్నాయి. ముదిగుబ్బ మండలంలో 50 శాతానికిపైగా వర్షపాతలోటుంది. ఈ ప్రాంతాల్లో పంటల సాగు కూడా పెద్దగా జరగలేదు. ఖరీఫ్ ఆశలు పూర్తిగా సన్నగిల్లినట్టుగానే జిల్లాలో కనిపిస్తోంది. సాగునీటి కష్టాలు కూడా అధికంగా ఈ ఏడాది కనిపిస్తోంది. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు గత వారంలో కర్నాటకలో గండిపడింది. దీంతో రెండు, మూడు రోజులు నీటిని నిలువదల చేశారు. ఖరీఫ్ ముగుస్తున్నా ఇప్పటికీ సాగునీటి సలహామండలి సమావేశం సైతం జరగలేదు. దీంతో ఇప్పటికీ పంట కాలువలకు నీటి సరఫరాపై స్పష్టతరాలేదు. ఎప్పుడూ ఐఎబి సమావేశం జరుగుతుందో కూడా తెలియకుండా ఉంది.

ప్రజాశక్తి www.prajasakti.com

చంద్రబాబు అరెస్టుపై పెల్లుబికిన నిరసనలు

టిడిపి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు, దిష్టిబొమ్మల దహనాలు..

అడ్డుకున్న పోలీసులు, ముఖ్యనాయకుల ముందస్తు అరెస్టులు

ప్రజాశక్తి -పెనుకొండ

టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబు అరెస్టుతో జగన్ పతనానికి నాంది పడిందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ శనివారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద బికె ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు రోడ్డుపై బైఠాయించాయి. వారిని సిఐ కరుణాకర్, ఎస్ఐ రమేష్‌బాబు, పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి సోమందేపల్లి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బికె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. ప్రజల్లో చంద్రబాబుకు లభిస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వ లేక సిఎం జగన్ ఇలాంటి దురాఘతాలకు పాల్పడుతున్నారని, ఇది చీకటి రోజుగా అభివర్ణించారు. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద టిడిపి ఆధ్వర్యంలో సిఎం జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు పాలడుగు చంద్ర, రఘువీరాచౌదరి, రామలింగనాయుడు, పెద్దన్న, హనుమంతు, రియాజ్, సత్యం, శ్రీహరి, శ్రీరాములు, హనుమన్న, తదితరులు పాల్గొన్నారు.

చీకటి రోజు:సవితమ్మ

ప్రజాస్వామ్యంలో చీకటి రోజు అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా స్థానిక మడకశిరరోడ్డులో సవితమ్మ నాయకులు, కార్యకర్తలతో కలిసి బైఠాయిం చగా సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో మహిళా పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సవితమ్మ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలులో లేదని రాజారెడ్డి రాజ్యాంగం అమలు జరుగుతోందన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే శంకరనారాయణ ఇంటి వద్ద రోడ్డుపై సవితవమ్మ భర్త వెంకటేశ్వరరావు, పార్టీ శ్రేణులతో కలిసి సిఎం జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. దీంతో ఎస్ఐ రమేష్, పోలీసులు వారిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. చంద్రబాబు అరెస్టు దారుణమని నాయకులు కురుబ కృష్ణమూర్తి పేర్కొన్నారు. పట్టణంలోని వై జంక్షన్ వద్ద ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు.

చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి : పరిటాల సునీత

విలేకరులతో మాట్లాడుతున్న పరిటాల సునీత

ధర్మవరం టౌన్ : మా నాయకుడిని విడుదల చేసేంత వరకూ నిరసనలు, ధర్నాలు కొనసాగుతూనే ఉంటాయని, ఎక్కడివారు అక్కడే ఉంటూ నిరసనలు తెలియజేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. చెన్నేకొత్తపల్లి మండల పరిధిలోని నాగసముద్రం గేటు వద్ద పోలీసులు ఆమెను అరెస్టు చేసి ధర్మవరం టూ టౌన్ స్టేషన్‌కు తరలించగా విషయం తెలుసుకున్న పార్టీ శ్రేణులు పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ సిఎం జగన్ విదేశాల్లో ఉండి చంద్రబాబును అరెస్టు చేయించి పైశాచిక ఆనందం పొందుతున్నారని ధ్వజమెత్తారు. పోలీసులు వాస్తవాలు తెలుసుకుని వెంటనే చంద్రబాబును విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రామ్మూర్తినా యుడు, ఫణికుమార్, పోతుకుంట లక్ష్మన్న, మేకల రామాంజనేయులు, కొత్తపేట ఆది, చీమల రామాంజి, రామకృష్ణనాయుడు, రాంపురం శీన, సంగాల బాలు, అడ్రా మహేశ్, చిట్రా రామ్మోహన్, పాల్గొన్నారు.

కక్ష సాధింపే : పల్లె

పల్లె రఘునాథ్‌రెడ్డిని అరెస్టు చేస్తున్న పోలీసులు

కొత్తచెరువు : కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే వైసిపి ప్రభుత్వం చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేసిందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో పల్లె ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. సిఎం జగన్ దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం కుట్ర పూరిత రాజకీయాలకు పాల్పడు తోందని వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. కార్యక్రమంలో వాణి, లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, నాగేంద్రప్రసాద్, పోలినేని కిష్టప్ప, భక్తవత్సలంనాయుడు, వైవి మురళి, బోయ రాజు, గాజుల చంద్రమోహన్, వంశీకిషోర్, తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తి డిఎస్పి వాసుదేవన్ ఆధ్వర్యంలో సిఐలు రామయ్య, బాలసుబ్రమణ్యంరెడ్డి, ఎస్ఐలు, పోలీసులు కొత్తచెరువులో భారీ బందోబస్తు నిర్వహించారు.

రాక్షస ఆలోచనకు దర్పణం : కందికుంట

కదిరి టౌన్ : చంద్రబాబు అక్రమ అరెస్టు సిఎం జగన్ రాక్షస ఆలోచనకు అద్దం పడుతుందని నియోజక వర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ కందికుంట టిడిపి శ్రేణులతో కలిసి పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుపై నేరారోపణ రుజువుకాకుండా అప్రజాస్వామికంగా అరెస్టు చేయటం దుర్మార్గపు చర్య అన్నారు. దీనిని ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సాయంత్రం 5 గంటలకు స్టేషన్ వద్ద నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకూ ర్యాలీగా వచ్చి అంబేద్కర్‌కు నివాళులర్పించి వినతి పత్రం అందజేశారు.

ధర్మవరంలో డిపోకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు

కదిరిలో నిరసన తెలుపుతున్న కందికుంట

ధర్మవరంలో డిపోకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు

ధర్మవరం టౌన్ : చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో అప్రమత్తమైన ఆర్టీసీ అధికారులు బస్సులను డిపోకే పరిమితం చేశారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చివరికి ప్రయివేటు వాహనాలను ఆశ్రయించారు. పోలీసులు కొందరు టిడిపి నాయకులను మందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించగా మరికొందరిని గృహ నిర్బంధం చేశారు. గాంధీ సర్కిల్ లో తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా సెక్రటరీలు తిరుమలేశ్, ఇర్షాద్, బిసి సెల్ నియోజకవర్గ నాయకులు అనిల్, జంగం నరసింహులు, వీర, తదితరులు రోడ్డుపై బైఠాయిం చగా పోలీసులు స్టేషన్‌కు తరలించగా అక్కడే బైఠాయించి ధర్నా చేపట్టగా వన్ టౌన్ సిఐ సుబ్రమణ్యం, సిబ్బంది భగ్నం చేశారు. తెలుగు మహిళలు, నాయకులు గాంధీసర్కిల్ నుంచి ర్యాలీగా ఎన్టీఆర్, కళాజ్యోతి, కాలేజగా సర్కిల్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ చేరుకుని అక్కడ రోడ్డుపై బైఠాయించగా ట్రాఫిక్ స్తంభించింది. దీంతో ఎస్ఐ గౌస్‌పీరా, పోలీసులు వారిని స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో నాయకులు అంబటి సనత్, దేవరకొండ రామకృష్ణ, పరిశే సుధాకర్, నాగూర్ హుస్సేన్, కేశగాళ్ల శీన, బొట్టు కిష్ట, పల్లపు శివశంకర్, ఆనంద్, తోట వాసు, బాబా ఫకృద్దీన్, హరి, బీబీ, మున్నీ, చౌడమ్మ, మీనాక్షమ్మ, స్వర్ణకుమారి, శారద, సునంద, సుగుణ, యశోద, బాను, జయలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

'పురం'లో భగ్గుమన్న తెలుగు తమ్ముళ్లు

హిందూపురం : పట్టణంలో పోలీసులు టిడిపి నేతలను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధం చేశారు. నాయకులు శ్రీనివాసరావు, టిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, అంజినప్పతో పాటు ముఖ్య నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. అయినప్పటికీ కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్ కుమార్, దుర్గా నవీన్, మీడియా కో ఆర్డినేటర్ చంద్రమోహన్ యాదవ్‌లు అంబేద్కర్ సర్కిల్‌లో సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వీరిని వన్ టౌన్ సిఐ ఈరన్న అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. రహమత్‌పురం సర్కిల్‌లో నాయకులు టైర్లు అంటించి ఆందోళన చేశారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ అనీల్ కుమార్ ఆధ్వర్యంలో చిన్నమార్కెట్ వద్ద టైర్లు కాల్చి, రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. డిఎస్పి కంజాక్షన్, సిఐలు వారి సిబ్బందితో ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేసి చిలమత్తూరు, లేపాక్షి తదితర స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కక్షపూరితంగా వైసిపి ప్రభుత్వం సిఎం చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు.

పుట్టపర్తి రూరల్ : స్థానిక గణేష్ కూడలిలో ధర్నా చేపట్టిన టిడిపి నాయకులను రూరల్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. శాంతియుతంగా ధర్నా తలపెట్టిన టిడిపి శ్రేణులను పోలీసులు అరెస్టు చేయడం సరికాదని నాయకులు సామకోటి ఆదినారాయణ, గూడూరు ఓబులేష్, శ్రీరామిరెడ్డి, రామాంజనేయులు, మాల మనోహర్, పుల్లప్ప, తదితరులు స్టేషన్ ముందే నల్ల కండువాలు ధరించి బైఠాయించారు. వారిని సాయంత్రం వరకూ స్టేషన్‌లోనే ఉంచారు. తెలుగు ప్రజల ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పిన చంద్రబాబుపై ఆధారాలు లేని కేసులు బనాయించి అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని తెలుగు యువత రాష్ట్ర కార్యవర్గ నిర్వాహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పెడపల్లి గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. ధర్మవరం-గోరంట్ల ప్రధాన రహదారిలో పెడపల్లి బస్టాండ్ ఆవరణలో మాజీ సర్పంచి శ్రీరామ నాయక్, బొమ్మయ్య, నాగిరెడ్డి, కొట్లపల్లి రామయ్య, గువ్వలగుట్టపల్లి ఆదినారా యణ, సతీష్, బాలునాయక్, ఫకృద్దీన్, తదితరులు పెడపల్లి కూడలిలో రాస్తారోకో చేపట్టగా వాహనాల రాకపోకలకు అంతరా యం ఏర్పడింది. దీంతో రూరల్ ఎస్ఐ దాదాపీర్, పోలీసులు వారిని అరెస్టు చేసి రూరల్ స్టేషన్‌కు తరలించారు.

పెనుకొండలో రోడ్డుపై బైఠాయించిన బికె పార్థసారథి, టిడిపి శ్రేణులు

కొత్తచెరువు రూరల్ : మండల పరిధిలోని పలు గ్రామాల్లో టిడిపి నాయకులు ఆందోళనలు చేపట్టారు. కొత్తచెరువుని అంబేద్కర్ సర్కిల్‌లో ఆందోళన చేపట్టారు. ధర్మవరం-పుట్టపర్తి ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకోలు నిర్వహించగా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. ఎంపి గోరంట్ల మాధవ్ చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు. అనంతరం పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనకారులను అరెస్టు చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా గుడిబండలో టిడిపి నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి బస్టాండులో ధర్నా చేపట్టారు. జమ్ములబండ గ్రామంలో కూడా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహిం చి సిఎం జగన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లి దిష్టిబొమ్మను దహనం చేశారు.

గుండుమల తిప్పేస్వామిని అరెస్టు చేస్తున్న పోలీసులు

మడకశిర : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్లు ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు చేపట్టారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడంతో టిడిపి నాయకులు బస్టాం డ్ ప్రాంతంలో ర్యాలీ చేపట్టారు. కదిరేపల్లి క్రాస్‌లో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, సుబ్బారెడ్డి, నారాయణగౌడ్, శ్రీనివాస్ పాండురంగప్ప, తదితరుల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. రొళ్లలో టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గురుమూర్తి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. గుడిబండలో మండల కన్వీనర్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అగళిలో మండల కన్వీనర్ కుమారస్వామి ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. అమలాపురంలో మాజీ జడ్పిటిసి నరసింహుర్తి, కన్వీనర్ గణేష్ ఆధ్వ ర్యంలో ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామి, డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి మాట్లాడుతూ చంద్రబాబును తక్షణమే విడుదల చేయా లని, లేనిపక్షంలో దశల వారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

తనకల్లు : స్థానిక అంబేద్కర్ కూడలిలో టిడిపి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. దీంతో ఎస్ఐ రాంభూపాల్ యాదవ్, పోలీసులు వారిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్‌రెడ్డి, సోంపాల్యం నాగభూషణ, పిజి మల్లికార్జున, నాగేంద్రప్రసాద్, మహబూబ్‌బాషా, దాము, శ్రీధర్‌రెడ్డి, శంకర్ నాయుడు, ఓబులేసు, శివ, తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో పోలీసులు కొత్తచెరువు, బుక్కపట్నం మండల నాయకులను ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. దీంతో వారు స్టేషన్‌లోనే బైఠాయించి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ సిఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మాజీ సర్పంచి యశోదరాయుడు ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తుండగా పోలీసులు అరెస్టు చేశారు. అలాగే జిల్లా అధికార ప్రతినిధి సాలక్కగారి శ్రీనివాసులు, ఎస్సీ సెల్ మహిళా అధ్యక్షురాలు యశోద రాయుడు, లావణ్యగౌడ్, టౌన్ కన్వీనర్లు వలిపి శ్రీనివాసులు, జంగం వెంకట రాముడు, నాయకులు బాలు, సయ్యద్‌బాషా, సుబ్బారెడ్డి, రామకృష్ణ, సుధీర్, శ్రీనివాస్‌రెడ్డి, మంజునాథ్, తదితరులను ఎస్ఐ నరసింహుడు ఆధ్వర్యంలో గృహ నిర్బంధం చేశారు.

ఓబుళదేవరచెరువు : టిడిపి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్, కదిరి-హిందూపురం ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో చేపట్టారు. దీంతో ప్రధాన రహదారులపై ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోగా ఎస్ఐ కె.గోపి, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వారిని అరెస్టు చేశారు. దీంతో టిడిపి శ్రేణులు కళ్లకు నల్లగంతలు కట్టుకుని స్టేషన్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జయచంద్ర, పిట్ట ఓబుల్‌రెడ్డి, బూదిలి ఓబుల్‌రెడ్డి, నాయకులు షేక్ నిజాం, ఆర్ఎంపి జాకీర్, బడిశం రామాంజనేయులు, అంజనప్ప, పీట్ల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో టిడిపి నాయకులను ముందస్తుగానే అరెస్టు చేసినట్లు ఎస్ఐ బి.మల్లికార్జునరెడ్డి తెలిపారు. మండలంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా దాదాపు 12 మందిని అరెస్టు చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశామని తెలిపారు.

నల్లచెరువు : స్థానిక బస్టాండ్ కూడలిలో టిడిపి శ్రేణులు ధర్నా చేపట్టగా ఎస్ఐ వరలక్ష్మి, పోలీసులు వారిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజశేఖర్, బేకరీ నాగరాజు, లక్ష్మీపతినాయుడు, గుత్తా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అగళి : టిడిపి ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో సిఎం జగన్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రొద్దం : స్థానిక వైఎస్ఆర్ సర్కిల్లో టిడిపి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. వారిలో శ్రీనివాసులు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు హరీష్, షణ్ముఖ, నాయకులు మురళి, రుద్ర, గోవిందు, ఈశ్వరప్ప, మౌలాలి ఉన్నారు. మండల కన్వీనర్ నరహరిని పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు.

గోరంట్ల : మండల టిడిపి శ్రేణులు నిరసన తెలియజేస్తూ రోడ్డుపై బైఠాయించారు. వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయగా నిరసనకారులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వేణు, మరిరెడ్డిపల్లి నరసింహులు, చౌడేశ్వరీకాలనీ శ్రీనివాసులు, అజంతుల్లా, శ్రీనివాసులు, సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు

లేపాక్షి : ఎస్ఐ మునీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో టిడిపి నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. లేపాక్షిలో రోడ్డుపై బైఠాయించి సిఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తుండగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తీసుకెళ్లారు. అరెస్ట్ అయిన వారిలో మండల కన్వీనర్ జయప్ప, రాష్ట్ర కార్యదర్శి రామంజనమ్మ, నాగలింగారెడ్డి, ఆనందకుమార్, మారుతిప్రసాద్, సర్పంచి సిద్దు, ఎంపిటిసి గంగాధర్, బిసి సెల్ అధ్యక్షుడు రవి, ఈడిగ చంద్రశేఖర్, శ్రీరామప్ప, బాబావలి, శ్రీరామిరెడ్డి, గంగిరెడ్డి, నరసింహారెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.

ధర్మవరం టౌన్ : చంద్రబాబు అరెస్టు హేయమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అనుచరులు పేర్కొన్నారు. గోనుగుంట్ల వ్యక్తిగత కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో చిగిచెర్ల అరవిందరెడ్డి, డిష్ రాజు, బోడగల గిరిధర్, దుస్సా క్రిష్ణా, రాప్తాటి రాము, గోపాలక్రిష్ణ, నారాయణ స్వామి, నబిరసూల్, గంధమనేని నారాయణస్వామి, రాజ, దస్తగిరి పాల్గొన్నారు.

తలుపుల : స్థానిక మూడు రోడ్ల కూడలిలో టిడిపి ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో అత్తార్ వర్గం ఎద్దుల రాముడు, కిషోర్, పండు, కందికుంట వర్గం మండల కన్వీనర్ ముబారక్, కొమ్మిర శీను, రాధాకృష్ణ, జయచంద్ర, రాజారెడ్డి, రఘురెడ్డి, బాబు, అశోక్, మహేష్ పాల్గొన్నారు.

ముదిగుబ్బ : టిడిపి నాయకులు రోడ్డుపై బైఠాయించి ఆందోళనలు చేయాలనే ఆలోచనలో ఉండగా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి భగ్నం చేశారు. అయినా వారు స్టేషన్ ఆవరణలో సిఎం జగన్ డౌన్ డౌన్ నినాదాలతో హోరెత్తించారు. ఆందోళనలో తుమ్మల మనోహర్‌నాయుడు, రియాజ్‌బాషా, కనుమ చంద్ర, మహమ్మద్ రఫీ, బాబు, వెంగమనాయుడు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడాన్ని సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఖండించారు.

పరిగి : మండల వ్యాప్తంగా టిడిపి మండల నాయకులు ఆందోళనకు దిగారు. పరిగిలో జాతీయ హైవేపై ఒక వర్గం, మడకశిర రహదారిపై మరో వర్గం టిడిపి నాయకులు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ నరేంద్ర సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులను అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకెళ్లారు. సాయంత్రం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఆందోళనలో నాయకులు లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, నంజుండప్ప, ఈశ్వరప్ప, శేఖర్, పాల్గొన్నారు.

చిలమత్తూరు : చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో హిందూపురంలో అంబికా లక్ష్మీనారాయణను అరెస్టు చేసి చిలమత్తూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కోడూరు తోపు వద్ద టిడిపి నాయకులు శ్రీదేవి, బేకరీ గంగాధర్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు, జెండాలతో గోరంట్ల రోడ్డుపై ధర్నా చేపట్టారు. చిలమత్తూరు అంబేద్కర్ సర్కిల్‌లో జగన్ ఫ్లెక్సీని తగలబెట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

కదిరి టౌన్ : చంద్రబాబు అరెస్టును జనసేన పార్టీ ఇన్‌ఛార్జి భైరవ ప్రసాద్ ఖండించారు. సమస్యలను పక్కదారి పట్టించడానికి ఇలాంటి డైవర్ట్ పాలిటిక్స్ చేయడం సమంజసం కాదన్నారు. చేతనైతే ప్రతిపక్ష పార్టీలు ఎత్తిచూపిన సమస్యలను పరిష్కరించాలని, ఇలాంటి అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు ఎవరూ స్వాగతించరని హెచ్చరించారు.

బత్తలపల్లి : స్థానిక టిడిపి కార్యాలయం నుంచి కూడలికి చేరుకున్న నాయకులను పోలీసులు అరెస్టు చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో మండలం కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, సురేందర్ నాయుడు, తాళ్లూరి సతీష్ నాయుడు, నెట్టి రమణ, శ్రీనివాసులునాయుడు, బోయపాటి అప్పస్వామి, సంగా సూరి, నాయకులు పాల్గొన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల స్యూరనాయణ అనుచరులు తీవ్రంగా ఖండించారు. వారిలో మండల కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప, నెట్టెం రామకృష్ణ, బోయపాటి ఈశ్వరయ్య, వెంకటగారిపల్లి లక్ష్మీనారాయణ, సుబ్బరాయుడు, రమణయ్య, ఉన్నారు.

పుట్టపర్తి అర్బన్ : చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. తెల్లవారుజామునే టిడిపి నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. పుట్టపర్తిలో ఆ పార్టీ పట్టణ కన్వీనర్ రామాంజ నేయులు, నాయకులు శ్రీరామ్‌రెడ్డి, గూడూరు ఓబు లేసు, ఊరు వాకిలి సురేష్, మాల మనోహర్, గంగాధర్ నాయుడు, సామకోటి ఆదినా రాయణ, బొమ్మయ్య, శ్రీరామ్ నాయక్, దయ్యాల ఉమాపతి, సుబ్రహ్మణ్యంను అరెస్ట్ చేశారు. గణేష్ సర్కిల్‌లో ఆందోళన చేస్తున్న నాయకు లను పట్టణ సిఐ బాలసుబ్రమణ్యంరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేసి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నల్లమాడ బస్టాండ్‌లో నిరసన తెలుపుతున్న టిడిపి శ్రేణులను నల్లమాడ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. తెల్లవారు జాము నుంచే పుట్టపర్తి ఆర్టీసీ డిపోలో బస్సులను నిలిపివేశారు.

పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్‌లో బైఠాయించిన టిడిపి నాయకులు

రాజకీయ కక్షే : మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల

ధర్మవరం టౌన్ : రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే టిడిపి అధినేత చంద్రబాబును అరెస్టు చేయించారని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 45ఏళ్ల రాజకీయ జీవితం, 14 ఏళు సిఎంగా పనిచేసి, ప్రపంచదేశాలు, ఆర్థికవేత్తల మన్ననలు పొందిన మచ్చలేని చంద్రబాబును అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. దేశంలోనే హైసెక్యూరిటీ ఉన్న ప్రముఖుల్లో ఒక్కరైన చంద్రబాబును అరెస్టు చేయడానికి అర్ధరాత్రి వెళ్లడం బాధాకరమన్నారు. ప్రసుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల్లో ప్రజలు చంద్రబాబునే కోరుకుంటున్నా రన్నారు. టిడిపికి వస్తున్న ఆదరణను చూసి సిఎం జగన్ ఓర్వలేక పిరికిపందెగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తండ్రి అండదండలతో లక్షల కోట్లు దోచిన దొంగ, ఆర్థిక ఉగ్రవాది 16 నెలలు జైలు జీవితం గడిపిన వ్యక్తి ఉద్దేశపూర్వకంగా చంద్రబాబు మీద కక్షసాధింపు చర్యలు తీసుకోవడం బాధాకరన్నారు. తాడేపల్లి నుంచి ఇడుపులపాయ వరకు ప్రజలు సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పేర్కొన్నారు.

రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి

ధర్మవరం టౌన్ : రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే చంద్రబాబుని అరెస్టు చేశారని, రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టును జనసేనపార్టీ ఖండిస్తుందని, ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సమస్యలు, ప్రజా వ్యతిరేక విధాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే సిఎం జగన్ అక్రమ కేసులు బనాయించి, అరెస్టు చేయించడం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయని తెలిపారు. ఇకనైనా సిఎం జగన్ కక్ష సాధింపులు మాని, రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేయాలని హితవు పలికారు.

పెనుకొండలో సిఎం జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న తెలుగుతమ్ముళ్లు,

సవితమ్మను అరెస్టు చేస్తున్న మహిళా పోలీసులు

కొనసాగుతున్న 'శ్రీరామిరెడ్డి' కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-మడకశిర

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం నాటికి 12వ రోజుకు చేరుకుంది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కోశాధికారి క్రిష్టప్ప మాట్లాడుతూ యూనియన్ నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్ సమక్షంలో జరిగి చర్చలు విఫలం కావడంతో సమ్మెను కొనసా గిస్తున్నట్లు తెలిపారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ కార్మికుల నాయమైన కోర్కెలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎల్.పాతప్ప, శ్రీరాములు, కిట్టి, ఆర్గనైజర్ మారుతి, రమేష్, గిరి, సన్నతిమ్మప్ప, నీలకంఠాపురం రంగస్వామి, మూర్తి , కార్మికులు పాల్గొన్నారు.

గర్భిణులు ఆరోగ్యంగా ఉండాలి

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారం తీసుకుంటూ గర్భిణులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భానుప్రకాష్ సూచించారు. స్థానిక పిహెచ్‌సిలో శనివారం ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గర్భిణులు అనారోగ్య సమస్యలతో కానీ, ప్రసవం సమయంలో కానీ చనిపోకూడదని పేర్కొన్నారు. సురక్షిత కాన్పు కోసం ఆసుపత్రిలో ప్రసవసం చేయించుకోవాలని సూచించారు. హాజరైన గర్భిణులు, వారి సహాయకులకు కదిరి రోటరీ క్లబ్ సభ్యులు పృథ్వీరాజ్, నితిన్‌తాయి, అశ్విని, దీపిక, మంజేష్, అవంతిక, ధ్రితిక, భోజన సౌకర్యం కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది శుభాషిణి, గఫూర్, విజయకుమారి, శ్రీనివాసులు, బాషా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చట్టానికి చంద్రబాబు అతీతుడుకాదు : శ్రీధర్ రెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

చట్టం ముందు అందరూ సమానమేనని, చంద్రబాబు మినహాయింపు కాదని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. నల్లమాడ మండల పరిధిలోని నల్లజింగయ్యగారిపల్లిలోని తన నివాసంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టిడిపి హయాంలో ఎలాంటి టెండర్ లేకుండా, పనిచేయకనే వందల కోట్ల రూపాయలను చంద్రబాబుతో పాటు అప్పటి కొందరు మంత్రులు పంచుకున్నారని ఆరోపించారు. ఈ ప్రాంతానికి చెందిన అప్పటి ఐటి మంత్రికి కూడా ఆ స్కాంలో భాగం ఉండొచ్చు అన్నారు. తప్పు చేసిన వారు తప్పించుకోలేరని శిక్ష అనుభవించక తప్పదన్నారు. ఆయనతో పాటు వైస్ ఎంపిపి సూర్యనారాయణ, రెడ్డిపల్లి సర్పంచి మద్దెల ప్రసాద్, నల్లమాడ సహకార సంఘం అధ్యక్షుడు గంగిరెడ్డి, తదితరులు ఉన్నారు.

మండలానికి త్వరలో హంద్రీనీవా కాలువ : ఎమ్మెల్యే

గాండ్లపెంట : మండలంలో త్వరలో హంద్రీనీవా కాలువ పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే వైసిపి కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కరువు మండలమైన గాండ్లపెంటకు ప్రభుత్వం హంద్రీ నీవా సుజల స్రవంతి పథకాన్ని మంజూరు చేసిందని, 3 నెలల్లోపు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే ఆదివారం(నేడు) ఉదయం నల్లచెరువు మండలంలో నిర్వహించే ట్రాక్టర్ల ర్యాలీలో రైతులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వెలుగుటివారిపల్లిలో 15 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలోకి చేరాయి. కార్యక్రమంలో ఎంపిపి జగన్‌మోహన్, కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిటిసి జి.సోమశేఖర్‌రెడ్డి, సర్పంచులు రహమతుల్లా, రవీంద్రనాయక్, శాంతమ్మ, నాగభూషణంరెడ్డి, పాల్గొన్నారు

చట్టం ముందు అందరూ సమానమే

పెనుకొండ : స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎ-1 ముద్దాయిగా ఉన్న టిడిపి అధినేత చంద్రబాబును అరెస్టు చేయడం ద్వారా చట్టం ముందు అందరూ సమానమే అని వైసిపి ప్రభుత్వం రుజువు చేసిందని నగర పంచాయతీ ఛైర్మన్ ఉమర్ ఫరూక్ తెలిపారు. పట్టణంలో శనివారం ఆయన వైస్ ఛైర్మన్ సునీల్, పలువురు కౌన్సిలర్లు, వైసిపి టౌన్ కన్వీనర్ నరసింహతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు అరెస్టుతో ప్రజాస్వామ్యానికి ఊపిరి పీల్చుకున్నట్లు అయిందన్నారు. నిప్పు అని చెప్పుకొనే చంద్రబాబు తుప్పు అని తెలిపోయిందన్నారు. చంద్రబాబు 420 అని రుజువైన పవిత్ర దినం నేడు అన్నారు.

ఎస్కేయూ పాలకమండలి సభ్యులు విజయభాస్కర్‌కు సత్కారం

ప్రజాశక్తి-కదిరి అర్బన్

ఎస్కేయూ పాలకమండలి సభ్యునిగా కొమ్ము విజయభాస్కర్ నియామకం అభినందనీయమని వైసిపి నాయకులు మక్బూల్‌బాషా పేర్కొన్నారు. పట్టణంలోని కొమ్ము విజయభాస్కర్ నివాసంలో శనివారం ఆయనను వైసిపి కుటుంబ సభ్యులు, వారి మిత్రులు పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మక్బూల్‌బాషా మాట్లాడుతూ రాజకీయ పార్టీలకి సేవలందించిన కొమ్ము వీరప్ప సేవలు గుర్తించిన వైసిపి అధిష్టానం ఆయన కుమారుడు కొమ్ము విజయభాస్కర్‌ను ఎస్కేయూ పాలకమండలి సభ్యునిగా నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నాయుడు, రఫీ, దాదు, వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

'చిలకం' విజయ సంకల్పయాత్ర ప్రారంభం

ప్రజాశక్తి-ముదిగుబ్బ

మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో శనివారం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిలకం మధుసూదన్‌రెడ్డి విజయ సంకల్ప యాత్రను ప్రారంభించారు. తొలుత గంగమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి రాబోయే ఎన్నికల్లో జనసేనపార్టీని ఆదరించాల ని తద్వారా రాష్ట్రంతో పాటు ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. గ్రామాల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రతి ఇంటికీ తాగునీటి కొళాయి ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి రైతుకూ సబ్సిడీపై డ్రిప్, స్ప్రింక్లర్లు అందజేస్తామన్నారు. చెరువులను హంద్రీనీవా నీటితో నింపి ధర్మవరం నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. పండ్లు, ఉద్యానవన తోటల పెంపకానికి సబ్సిడీలు ఇస్తామన్నారు. కార్యక్రమంలో చిలకం వెంకట రెడ్డి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్యసాయి స్ఫూర్తితో సేవ

ప్రజాశక్తి-బుక్కపట్నం

భగవాన్ సత్యసాయి బాబా సేవా స్ఫూర్తితో సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రిత్విక్, చెర్విక్ సేవా ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గందోడి భాస్కర్ తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ సత్యసాయి బాబా సేవా స్ఫూర్తితో ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ నరసింహుడు మాట్లాడుతూ వివిధ అనారోగ్య కారణాలతో ప్రజలు ప్రభుత్వాసుపత్రికి వస్తుంటా రని, వారిని దృష్టిలో ఉంచుకొని అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి సునీల్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ మురళిగౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 383 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి-కదిరి టౌన్

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు శనివారం మండల న్యాయ సేవ అధికార సంస్థ ఛైర్మన్, సీనియర్ సివిల్ జయలక్ష్మి స్థానిక కోర్టు ఆవరణలో రెండు బెంచిలు ఏర్పాటు చేసి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. మొదటి బెంచిలో జయలక్ష్మి మెంబర్లుగా ఎన్.సత్యనారాయణగుప్తా, బి.సురేంద్ర, రెండో బెంచిలో కుమారి మీనాక్షి సుందరి మెంబర్లుగా అబ్దుల్ రెహమాన్, నరేష్‌కుమార్‌రెడ్డి ఉన్నారు. ఇందులో 383 కేసులను పరిష్కరించారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకి సంబంధించి 1 కేసు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకి సంబంధించి 70 కేసులు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకి సంబంధించి 46 కేసులు, సెకండ్ క్లాస్ కోర్టుకి సంబంధించి 266 కేసులు పరిష్కారమయ్యాయి. కక్షిదారులు రూ. 13,82,710 చెల్లించారు. కార్య క్రమంలో సీనియర్ న్యాయవాదులు నరసింహులు, శివశంకర్‌రెడ్డి, బ్యాంకు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

యువకుడు హత్య

ధర్మవరం టౌన్ : పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో శనివారం ఓ యువకుడు హత్యకు గురయ్యాడు. వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం తెలిపిన వివరాల మేరకు... పట్టణంలోని గాంధీ నగర్‌కు చెందిన శ్రీనివాసులు(23) గూడ్స్ షెడ్ కొట్టాలకు వెళ్లే దారి పక్కన తెల్లవారుజామున హత్యకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న సిఐ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. శ్రీనివాసులు స్నేహితులతో కలిసి నిత్యం జులాయి గా తిరిగేవాడు. కొన్ని రోజుల క్రితం పోతలయ్య, అతని స్నేహితుల తో గొడవపడ్డాడు. ఆ సమయం లో శ్రీనివాసులును చంపుతానని పోతలయ్య బెదిరించినట్లు మృతుని కుటుంబ సభ్యులు పోలీసుల విచారణలో తెలిపారు. దీంతో పోలీసు లు పోతలయ్య, అతని స్నేహితులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. మృతునికి భార్య శిరీష, కుమారుడు రోహిత్ ఉన్నా రు. భార్య కొన్నేళ్లు గా కువైట్‌లో ఉంది. ప్రస్తుతం శ్రీనివాసులు ఒంటరి గా ఉంటున్నాడు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, PENUKONDA.
I.A. No.63/2022 in O.S.No.28/2018

Between:
R.P.Vennila ...**PETITIONER /PLAINTIFF**
AND
N.V.Subhashini and others
...**RESPONDENT/DEFENDANT**

పై నెంబరు దావాలోని RESPONDENT No:1 To 5 నోటీసులు

R1:N.V.Subhashini W/o Late N.V.Bhaskar Reddy,age 70 years
R2:N.V.Vijaya Bhaskar S/o Late N.V.Bhaskar Reddy,age 42 years
R3:N.V. Haritha D/o Late N.V.Bhaskar Reddy, age 41 years
R4:N.V. Saritha D/o Late N.V.Bhaskar Reddy, age 38 years
R4:N.V. Samantha D/o Late N.V.Bhaskar Reddy, age 36 years, All are R/o Nagaluru (Village) Penukonda (Mandal) Sri Sathya Sai District.

ఇందుమూలముగా మీకు తెలియజేయడం ఏమనగా పై నెంబరు దావాలోని అర్జీదారు Final Decree Pass చేయమని I.A. No.63/2022 in O.S.No.28/2018 పై కోర్టులో దాఖలు చేసినారు. సదరి విషయమై మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల మీరు పై కోర్టులో 11/09/2023వ తేదిన ఉదయం 10:30 గంటలకు ఖుద్దున గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ వాదనను కోర్టు వారికి తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు పై అర్జీని తీర్మానం చేయుదురని యింది మూలముగా మీకు తెలుపడం అయినది.

(By Court Of The Order)
L.Viswanath
Advocate, Penukonda